## బాధితులకు అండగా ఉంటాం

### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్

చెక్కు అందజేస్తున్న బండా ప్రకాశ్

న్యూశాయంపేట, ఫిబ్రవరి 5 : అనారోగ్యానికి గురైన బాధితులను కాపాడేందుకు ఎల్లవేళలా అండగా ఉంటామని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. నగరానికి చెందిన ఇద్దరు మహిళలు రెడ్డిపల్లి లలిత, సాంబరాజు ఉమ అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామన్నారు. నగర ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 5 : ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ కోసం ఉచిత శిక్షణకు ఈ నెల 9లోపు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎంపీవీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతగల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించరాదని, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి ఈ నెల 12 నుంచి 14 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని, 15 నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు 0870-2571192 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## కేడీసీలో ఎల్ ఈడీ బల్బుల తయారీపై వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 5 : కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ బల్బుల తయారీపై రెండురోజుల వర్క్‌షాపును ప్రిన్సిపాల్ డాక్టర్ జీ రాజారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు వృత్తివిద్యపై శ్రద్ధవహిస్తూ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్, ఫిజిక్స్ విభాగాధిపతి కట్కూరి రజనీలత మాట్లాడుతూ వర్క్‌షాపును సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో పరిశ్రమలు స్థాపించి, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలువాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ రీసోర్స్ పర్సన్ సెన్సార్ మల్లేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, పీ త్యాగయ్య, పీ హరిప్రసాద్, సీహెచ్ నర్సింహులు, ఎస్ కిరణ్, కే రత్నయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ శ్రీనాథ్, శివనాగశ్రీను, వాసం శ్రీనివాస్, కొంరయ్య, సంజీవయ్య, వినోద్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA**
**O.S. NO. 1272 OF 2022**
**Between:**
Girimalla Kanaka Rajamma & others ...Plaintiffs
And
Karre Chandraiah & others ...Defendants
**NOTICE**
To
Karre Chandraiah, S/o. Late Lingaiah, Aged 58 years, R/o. Gopalapur Village, Elkathurthy Mandal, Hanamkonda District, presently Residing at Vangara Village, Bheemadevarapally Mandal, Hanamkonda District (Defendant No. 1).
Please take notice that the above suit filed by the plaintiff herein against you and others and the said case is posted on 28-02-2025 for your appearance. Therefore, you are hereby ordered to appear before the said Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided exparte.
//By Order of the Court//
**Sd/- PANJALA SAMMAIAH, B.L., MHRM**
**Er.No. TS/1281/1996, Advocate**
H.No. 2-9-34, Vikas Nagar, Hanamkonda, Warangal, TS,
**Cell: 9849694661.**

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

దామెర, ఫిబ్రవరి 5: మండలంలోని గ్రామాల్లో ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో గుమ్మడి కల్పన బుధవారం కోరారు. గ్రామాలవారీగా ఉన్న ఓటరు జాబితాలో ఇంటి పేర్లు, పేర్లు, అడ్రస్ తప్పుగా నమోదైతే వెంటనే స్థానికంగా ఉండే బీఎల్‌వోలకు తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను బీఎల్‌వోలు ఎప్పటికప్పుడు సవరణ చేసి, అందుకు సంబంధించిన ఫారాలను అందజేయాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పూర్తిస్థాయి ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా సమగ్రంగా రూపొందిస్తున్నామని ఎంపీడీవో వివరించారు.

# నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ ప్రావీణ్య

పరకాల డివిజన్ రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, ఫిబ్రవరి 5 : గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆమె పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లింపుపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే భూములు కోల్పోయిన పలువురు రైతులకు నష్ట పరిహారం అందించామన్నారు. మిగిలిన రైతులకు పరిహారం చెల్లించేందుకు వారి నుంచి డాక్యుమెంట్లు సేకరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు ఇచ్చిన రైతులకు త్వరగా నష్ట పరిహారం అందించి, భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆత్మకూరు, పరకాల దామెర, శాయంపేట మండలాల్లో ఇప్పటి వరకు నష్ట పరిహారం అందించిన రైతుల వివరాలతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులను తహసీల్దార్లు వివరించారు. సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు జగన్, మోహన్‌రెడ్డి, జ్యోతి, వరలక్ష్మి దేవి, విజయలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

**మాత్రలు వంద శాతం పంపిణీ చేయాలి**

నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ వంద శాతం చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని, వీరందరికీ అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో భోజనం అనంతరం మాత్రలు అందించాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, పంచాయతీ అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మాత్రలు వేసే విధానంపై ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఏదేని కారణంతో ఇవ్వకపోతే 17న మళ్లీ ఇప్పించాలన్నారు. కాగా, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య మాత్రల పంపిణీపై మైక్రో యాక్షన్ ప్లాన్ వివరించారు. 2 ఏళ్ల వరకు పిల్లలకు సగం మాత్ర, 2 నుంచి 19 ఏళ్ల పిల్లల వరకు పూర్తి మాత్ర ఇవ్వాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవో రమేశ్‌రాథోడ్, డీడబ్ల్యూవో జయంతి, బీసీ సంక్షేమ అధికారి రామిరెడ్డి, డీపీవో లక్ష్మీరమాకాంత్, మెప్మా డీసీఎం రజితారాణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న క్షమా దేశ్‌పాండే

## మానసిక దివ్యాంగులకు చేయూతనిస్తాం

వరంగల్, ఫిబ్రవరి 5 : మానసిక దివ్యాంగ చిన్నారులకు ఎలాంటి సహాయ, సహకారాలైన అందిస్తామని డీఎల్ఎస్ఏ సెక్రటరి క్షమా దేశ్‌పాండే అన్నారు. బుధవారం మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వీ-గార్డ్, చాయ్ సంస్థల ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగుల చిన్నారుల తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిహేవియర్, మాడిఫికేషన్, ఫిజియోథెరపీ ద్వారా మానసిక దివ్యాంగ చిన్నారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎలాంటి సాయం కోసమైనా డీఎల్ఎస్ఏకు వచ్చి కలువవచ్చని సూచించారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు మనోధైర్యంతో ముందుకు నడువాలన్నారు. కార్యక్రమంలో వసుధ, ప్రొఫెసర్ పద్మ, వైశాలి, బండా సదానందం, కోడం కల్యాణ్ పాల్గొన్నారు.

## జీవ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

శాయంపేట, ఫిబ్రవరి 5 : సబ్సిడీపై రైతులకు అందిస్తున్న జీవ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని శాయంపేట ఏఈవో అర్చన సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ పంట పొలాల్లో వైరస్, తెగుళ్లు వస్తున్నందున రైతులు జీవ ఎరువులను వాడాలని సూచించారు. ఒక కిలో ప్యాకెట్ ధర బహిరంగ మార్కెట్లో రూ.150 ఉంటుందని, కానీ సబ్సిడీపై కేవలం రూ.20 రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. పీఎస్‌బీ కావాల్సిన రైతులు పట్టాదారుపాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంకే అకౌంట్ తీసుకొని వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. రెండు కిలోల పీఎస్‌బీని 100 కిలోల పశువుల పేడలో కలిపి పంట పొలాల్లో వేసుకోవాలని సూచించారు.

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

## ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందించాలి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 5 : ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్‌వో) ఏ అప్పయ్య అన్నారు. మండలంలోని సిద్ధాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన వ్యాధి నిరోధన టీకాల కార్యక్రమాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల సేవలు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్, ఫార్మసీ, ఫిజియోథెరపీని పరిశీలించారు. అలాగే, నాగారం, హసన్‌పర్తి గ్రామాల్లో నిర్మిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పరిశీలించి, సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్వేత, భార్గవ్, విజయారెడ్డి, ఎంపీహెచ్ఈవో రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 5 : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పేకాడుతున్న ముగ్గురిని బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని కల్లు మండువా వద్ద పేకాడుతున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చిదురాల వెంకటేశ్వర్లు, ముంజ శ్రీకాంత్, కామాద్రి రాజును అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.5,950 నగదు, 3 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దాడుల్లో కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, సుమన్, బక్కయ్య పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపు ఎదుట రైతుల ఆందోళన

శాయంపేట, ఫిబ్రవరి 5 : శాయంపేటలోని ఓ ఫర్టిలైజర్ షాపు ఎదుట రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మక్కజొన్న పంటలో గడ్డి పెరిగిందని శాయంపేటలోని భాస్కర ఫర్టిలైజర్ దుకాణం నుంచి గడ్డి మందును కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే, ఈ మందు పిచికారి చేస్తే మక్కజొన్న పంట దెబ్బతిన్నదని వారు ఆరోపించారు. ఫర్టిలైజర్ నిర్వాహకులకు చెప్పడంతో వారు పంటను పరిశీలించి, కంపెనీకి తెలియజేసినట్లు చెప్పారు. అయినా తమకు న్యాయం జరుగలేదని ఆరోపిస్తూ రైతులు షాపు వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్సై పరమేశ్ అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. దెబ్బతిన్న పంటను కూడా పరిశీలించారు.

ఫిర్యాదు ఇస్తున్న రెడ్డి సంఘం నాయకులు

## తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 5 : బీసీ రాజకీయ యుద్ధ బేరి సభలో రెడ్డి కులం పై తీవ్ర పదజాలంతో కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేషరుతుగా క్షమాపణ చెప్పాలని రెడ్డి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ముచ్చర్ల, హసన్‌పర్తి రెడ్డి సంఘం సంఘం సభ్యులు వీసం సురేందర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పెద్ది ఇంద్రసేనారెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

## గట్లకానిపర్తి ఎల్లమ్మ గుడిలో చోరీ

శాయంపేట, ఫిబ్రవరి 5 : మండలంలోని గట్లకానిపర్తి ఎల్లమ్మ గుడిలో చోరీ జరిగిన ఘటన బుధవారం వెలుగు చూసింది. గుడిని పూజారి వారం రోజులుగా తెరవకపోవడంతో దొంగలు పడి బంగారం, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణ చేపట్టారు. ఎస్సై జక్కుల పరమేశ్ కథనం ప్రకారం.. గట్ల కానిపర్తి శివారులోని తాటి వనంలోని ఎల్లమ్మ గుడిలో పోశాల మధుసూదన్ పూజారిగా పనిచేస్తున్నాడు. గత నెల 28న గుడిలో పూజ చేసి తాళం వేసి వచ్చాడు. హైదరాబాద్‌లో ఓ ఫంక్షన్ ఉండడంతో వెళ్లాడు. తిరిగి బుధవారం గ్రామానికి వచ్చిన పూజారి గుడికి వచ్చి చూడగా తాళం లేదు. కేవలం గడియ పెట్టి ఉండడంతో గ్రామస్తులను పిలిచి చెప్పాడు. గుడిలోకి వెళ్లి చూసేసరికి ఎల్లమ్మ దేవతపై ఉన్న రెండు గ్రాముల బంగారు పుస్తెలు, వెండి కండ్లు, వెండి ముక్కుపుడక లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్ సిబ్బంది వచ్చి విచారణ చేపట్టారు. పూజారి మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఉప్పల్‌ను మండలం చేయాలని గ్రామస్తుల ధర్నా

రోడ్డుపై బైఠాయించి, ధర్నా చేస్తున్న గ్రామస్తులు

కమలాపూర్, ఫిబ్రవరి 5: మండలంలోని ఉప్పల్ మేజర్ గ్రామపంచాయతీని మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు బుధవారం పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కమలాపూర్ కంటే ముందు ఉప్పల్ మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటైందన్నారు. గ్రామంలో రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాలలు, వారసంత, కార్యాలయాలకు ప్రభుత్వ స్థలం ఉందన్నారు. 10వేల జనాభా, 7 వేల ఓటర్లు కలిగిన పెద్ద గ్రామపంచాయతీగా కొనసాగుతోందన్నారు. ఎప్పుడో మండలం కావాల్సి ఉన్నా పాలకులు తమ గ్రామాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉప్పల్ రైల్ రోకో మలుపు తిప్పిందని, రాష్ట్ర ఏర్పాటుకు తమ గ్రామమే కీలకమన్నారు. ఉప్పల్ గ్రామం మండలంగా ప్రకటించే వరకూ విశ్రమించే దిలేదన్నారు. మండల సాధన కమిటీతోపాటు గ్రామంలోని అన్ని కులాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాటం ఉధృతం చేస్తామన్నారు. రాజకీయలకతీతంగా మండలమే తమ ధ్యేయంగా కార్యాచరణ చేపడుతామన్నారు. ధర్నా విషయం తెలుసుకున్న సీఐ హరికృష్ణ సిబ్బందితో వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పి, విరమింపజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నవీన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సంపత్ రావు, మాజీ సర్పంచ్ దేవేందర్‌రావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటేమియా, జక్కుల రాజు, మొండెద్దుల రాజమౌళి, తుర్పాటి క్రాంతికుమార్, రాణాప్రతాప్, శ్రీనివాస రావు, రాజ్‌కుమార్, వెంకటేశ్, శ్రీధర్‌రావు, రాంచందర్, తిరుపతి పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వరంగల్, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను ఏప్రిల్ నుంచి 4 కోడ్‌లుగా విభజించి అమలు చేసే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్రం రైతుల అనుమతులు లేకుండా జాతీయ రహదారులు, రైల్వే ట్రాక్‌ల కోసం భూములు లాక్కునే విధంగా మూడు చట్టాలను తీసుకొచ్చి, ఢిల్లీ సరిహద్దులో రైతు పోరాటంతో వాటిని వెనక్కి తీసుకున్నదన్నారు. కార్పొరేట్ శక్తుల ఒత్తిడితో మళ్లీ కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేసే దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మున్సిపల్ యూనియన్ నాయకులు వేల్పుల ధర్మరాజు, నాయకులు రామా రాజేశ్‌ఖన్నా, బొక్క ఏలియా, సందీప్ కుమార్, అశోక్, మల్లయ్య, బత్తిని సదానందం, రామ్మూర్తి, ఎల్ల స్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

## లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం

హసన్‌పర్తి, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రేటర్ ఒకటో డివిజన్ పలివేల్పుల రోడ్డులోని లార్డ్ వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పులెట్ల శ్రీధర్, రాజేశ్, ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఇంద్రన్న, సతీశ్ పాల్గొన్నారు.

## 108 ఈఎంటీకి ఉత్తమ అవార్డు

కమలాపూర్, ఫిబ్రవరి 5 : మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ సర్వీస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఈఎంటీ బండ ఉపేందర్‌కు ఉత్తమ అవార్డు అందజేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, హనుమకొండ మేనేజర్ లక్ష్మణ్ బుధవారం తెలిపారు. ఉపేందర్ విధుల్లో క్రమశిక్షణతో సేవలు అందిస్తుండడంతో ఉత్తమ సేవా అవార్డు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఉపేందర్‌ను పలువురు అభినందించారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

ఎల్కతుర్తి : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

ఎల్కతుర్తి/శాయంపేట/హసన్‌పర్తి, ఫిబ్రవరి 5 : పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు బుధవారం చలో సచివాలయం పిలుపు నిచ్చిన నేపథ్యంలో వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఎల్కతుర్తి మండలంలో అరెస్టయిన వారిలో కుర్ర సాంబమూర్తి, బోయినపల్లి దేవేందర్‌రావు, చదిరం నాగేశ్వర్, బాసాని రాయపురెడ్డి, కడారి ప్రసాద్ తదితరులు ఉన్నారు. అలాగే, శాయంపేటలో అరెస్టయిన వారిలో గట్టకానిపర్తి మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్యతోపాటు అప్పయ్యపల్లి, సూరంపేట మాజీ సర్పంచ్‌లు సంజీవరావు, రఘుపతిరెడ్డి ఉన్నారు. హసన్‌పర్తిలో అరెస్టయిన వారిలో జనగాం శరత్, బొల్ల వేణి రాణీరాజు, మండలాపార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, చాతల్ల వేణుగోపాల్ ఉన్నారు. అయితే, వీరిని సాయంత్రం వరకు వదిలేశారు. కాగా, బిల్లుల కోసం పోరాడితే ప్రభుత్వం ఇలా అరెస్టులు చేయించడం సమంజసం కాదని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని వారు కోరారు.

శాయంపేట : పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచ్‌లు

హసన్‌పర్తి : అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు

సుధీర్‌కు ఉత్తర్వులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

## ఆర్ట్స్ కాలేజీ పరీక్షల నియంత్రణాధికారిగా సుధీర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 5: హనుమకొండ సుబేదారిలోని విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ పరీక్షల విభాగం నియంత్రణాధికారిగా కంప్యూటర్స్ విభాగం సహాయ ఆచార్యులు సుధీర్‌ను నియమిస్తూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవీలో ఆయన ఏడాది కొనసాగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్‌ను వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు కర్ణాకర్, ఫిరోజ్, గిరిప్రసాద్, నహీదా పర్వీన్ అభినందించారు.

సోలార్ రూఫ్‌ను పరిశీలిస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులు

## సోలార్ రూఫ్ అందజేత

వరంగల్, ఫిబ్రవరి 5 : సాయి సేవా ట్రస్ట్ ఆనందాశ్రమానికి రూ.2 లక్షల విలువ చేసే 5 కిలో వాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ యూనిట్‌ను వడ్డేపల్లికి చెందిన వెంకటరమణ అందజేశారు. బుధవారం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ యూనిట్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాలతో అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో డీఈలు సాంబరావు, సుబ్రమణ్యేశ్వర్‌రావు, మల్లికార్జున్, రాజు పాల్గొన్నారు.

## అమరుల స్మారక కేంద్రంగా తీర్చిదిద్దాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని ముల్కనూరు తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని అమరుల స్మారక కేంద్రంగా తీర్చిదిద్దాలని జేఏసీ నాయకుడు కవ్వ లక్ష్మారెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం కోల్పోకుండా జంక్షన్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతిప్రతం అందజేశారు. రోడ్డు విస్తరణలో తెలంగాణ స్తూపాన్ని తీసేయాలని భావిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాశ్, రేణికుంట్ల భిక్షపతి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పెట్టెం కుమారస్వామి, కుక్కముడి ప్రభుదాసు, తాళ్ళపల్లి ప్రభాకర్, పచ్చునూరి కర్ణాకర్, మాడుగుల సంపత్, కడారి ప్రభాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUILDING FOR SALE**

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

**CHANGE OF NAME**
I, **POCHAMPELLY HARITHA W/o BHAGAVAN REDDY,** R/o. H.No: 3-40/1, Varikole (V), Nadikuda (M), Hanumakonda Dist - 506391 T.G. Changed my name from **UMADEVI B D/o RAJI REDDY B** to **POCHAMPELLY HARITHA W/o BHAG